ముషాయిరా

# పట్టింపులు

అందంగా ఉన్న ఆకాశం వైపు
అదే పనిగా చూడండి
వింత అనుభూతితో
ఎంత గొప్పగా ఫీలవుతారు
ఎగసి పడుతున్న అలలకేసి
ఏరోజైనా చూడండి
అనుభవిస్తేనే తప్ప
అర్థంగాని ఆనందమది
చిరుగాలికి తలలూపే పైర్లూ
పెనుగాలికి తనువూపే చెట్లూ
సుగంధం వెదజల్లు తోటలూ
సుమధురపు నీటి ఊటలూ
రాతిమీద రాతిని నిల్పిన
అచ్చెరవొందించు అనుభూతులు
పొద్దూ, మాపు కన్పించు సూర్యుడూ
నిద్దురకు ముందు చంద్రుడు
ఆరేసిన చుక్కలూ
అర విరిసిన వెన్నెలా
ఆలోచిస్తూ చూసినపుడే
అద్భుతమేమిటో తెలుస్తుంది
కులమతాలూ,
పార్టీల కుతంత్రాలు,
వర్గ పోరాటాలు,
జాతి విభేదాలు,
ప్రకృతిలో ఎక్కడా కనిపించవు
పంచభూతాలకా పట్టింపులే ఉండవు



– కన్నోజు లక్ష్మీకాంతం





## ఈనెల చతుర చదివారా?

సి హెచ్ సుబ్బరత్నమ్మ ప్రయోగాత్మక నవల

**కదంబమాల**

ప్రపంచ ప్రసిద్ధ నవల **కిడ్నాప్డ్** పరిచయం

యర్రంశెట్టి నవ్వుల హరివిల్లు **అపార్ట్‌మెంటాలజీ**

వనితల వెతలు తెలిపే **'ముద్ర'** కథ వెనుక కథ

**జ్ఞానపీఠాలు** - శ్రుతికావ్యకర్త బేంద్రే